ప్రజాశక్తి

సోమవారం 27 నవంబర్ 2023 5
శ్రీ సత్యసాయి

వికలాంగుల అభ్యున్నతికి చేయూత

ఎడి ఎస్.అబ్దుల్ రసూల్

- అర్హులకు ప్రభుత్వ పథకాల వర్తింపు
- త్వరలో ఉద్యోగాల భర్తీకి చర్యలు
- ఉమ్మడి అనంతపురం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ ఎడి ఎస్.అబ్దుల్ రసూల్

వికలాంగులు, వయోవృద్ధులు, హిజ్రాలు, సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడిన వారికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలా చేయూతను అందిస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా విభిన్న ప్రతిభావంతులు హిజ్రాల, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ అధికారి ఎస్.అబ్దుల్ రసూల్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇలాంటి వారిని గుర్తించి వారికి ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందించేలా తమ శాఖ కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వాటి లబ్ధిని అర్హులకు చేకూరుస్తున్నట్లు చెప్పారు. ఆదివారం నాడు ప్రజాశక్తి ముఖాముఖిలో ఆశాఖ ద్వారా జరుగుతున్న పలు విషయాలను ఆయన తెలియజేశారు.

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ప్రశ్న: ఉమ్మడి జిల్లాలో ప్రోత్సాహాల గురించి వివరించండి.?

ఎడి : ప్రస్తుతం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి కోసం అనంతపురంలోని జిల్లా కార్యాలయం ఏర్పాటు చేశాం. అక్కడి నుంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో కార్యాలయాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నాం. ఇటీవల ఉమ్మడి జిల్లాలో వికలాంగుల కోసం మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేశాం. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ట్యాబులను, ట్రైసైకిళ్లను పంపిణీ చేశాం.

ప్రశ్న: విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు ఏమిటి.?

ఎడి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన రెండు పథకాలను అమలు చేస్తోంది. డిగ్రీ, డిప్లొమా అంతకంటే ఎక్కువ తరగతులు చదువుతున్న విద్యార్థులకు 40 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం కలిగి ఉండి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలు మించని విద్యార్థులకు వీటిని మంజూరు చేస్తున్నాం. వీటిని పొందేందుకు అర్హులైన వారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి.

ప్రశ్న:విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారా.?

ఎడి : ఏపీ ప్రభుత్వం 2002 నుంచి వికలాంగుల కోసం ప్రత్యేక రిక్రూట్మెంట్ ఏర్పాటు చేసింది. 2020 సంవత్సరంలో నాలుగు శాతం రిజర్వేషన్ పెంచింది. 1:1:1:1 నిష్పత్తి ప్రకారం దష్టిలోపం, వినికిడి లోపం, వైకల్యం, ఆర్టిజన్, మేధావైకల్యం, నిర్దిష్ట అభ్యాసన వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యం, ఉన్నవారికి ఈ సంవత్సరం నుంచి బ్యాక్లాగ్ పోస్టులను ఇస్తున్నాం. ఇదివరకు 37 పోస్టులను మంజూరు చేశాం. వీటిని నెలలోపు భర్తీ చేయనున్నాం. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు నోటిఫికేషన్ జారీ చేస్తాం.

ప్రశ్న: అంధుల కోసం చేస్తున్న కార్యక్రమాలు ఏమిటి.?

ఎడి : ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంధుల కోసం రెండు హాస్టళ్లు ఉన్నాయి. వాటిలో 150 మంది అంధులకు పునరావాసం కల్పించాం. వారిలో వందమంది బాలురు, 50 మంది బాలికలు ఉన్నారు. అంధుల కోసం గృహం, హాస్టల్లో గృహవైద్యులకు ఉచితంగా వసతి, ఆహారం కాస్మోటిక్ ఛార్జీలు ఇస్తున్నాం. వయోవృద్ధులకూ కొన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.

ప్రశ్న:వికలాంగులకు ఎలాంటి ప్రోత్సాహకాలు ఇస్తున్నారు.?

ఎడి : వికలాంగులకు, వయోవృద్ధుల విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో పథకాల ద్వారా చేయూతను ఇస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయాన్ని బట్టి జాతీయ ఉపకార వేతనాలు, ట్రై సైకిల్, చక్రాల కుర్చీలు, త్రీ వీలర్లు, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్, షూట్లు వంటి వివిధ సహాయ ఉపకరణాలను అందిస్తోంది. డిప్లొమా, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న వారికి ట్యాబ్‌లు ప్రభుత్వం ద్వారా అందిస్తున్నాం.

తూముకుంట పారిశ్రామిక వాడలో జెసిబితో జరుగుతున్న మట్టి తరలింపు

మట్టిని మింగేస్తున్నారు..!

◆ చెరువుల్లోనే కాదు.. ఖాళీ స్థలాల్లో సైతం తవ్వకాలు ◆ సమాచారం ఇచ్చినా స్పందించని రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణం, రూరల్ మండలం వ్యాప్తంగా మట్టి మాఫియా రెచ్చిపోతోంది. చెరువుల్లోనే కాదు ఖాళీ స్థలాలను సైతం వదలకుండా యథేచ్ఛగా మట్టిని మింగేస్తున్నారు. ఏకంగా ప్రొక్లెయిన్‌లను పెట్టి ఎక్కడబడితే అక్కడ గోతులు తవ్వి మట్టిని తరలించేస్తున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు సమచారం ఇచ్చినప్పటికీ వారిలో కనీస స్పందన లేదు. హిందూపురం రూరల్ మండలం తూముకుంట పారిశ్రామికవాడ ఇటీవల మట్టి తరలింపు రోజురోజుకు అధికం అవుతోంది. తూముకుంట పారిశ్రామికవాడ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో కొందరు పట్ట పగలే దర్జాగా ప్రొక్లెయిన్‌లను పెట్టి మూడు టిప్పర్‌లతో పక్కన ఉన్న కర్నాటక పారిశ్రామిక వాడలోకి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా అందరూ చూస్తుండగానే జరుగుతున్నా దీని గురించి సంబంధిత అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. గతంలో మట్టి మాఫియా చెరువుల్లో ఏలాంటి అనుమతులు లేకుండా మట్టిని తవ్వి రియల్ ఎస్టేట్ వ్యాపారులు వేస్తున్న వెంచర్లకు తరలించారు. గత సంవత్సరం కురిసిన వర్షాలకు కాస్తోకూస్తో చెరువుల్లోకి నీళ్లు వచ్చాయి. దీంతో చెరువుల్లో మట్టిని తవ్వడానికి సాధ్యం కాక పోవడంతో మట్టి మాఫియా ఖాళీ స్థలాలను ఎంపిక చేసుకుని, ఆ స్థలాల్లో ఏకంగా ప్రొక్లెయిన్‌లను పెట్టి తవ్వుతున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి కావాల్సిన వారు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. వ్యవసాయం చేసే రైతులకు ఉచితంగా అనుమతిస్తారు. ఇతర వాణిజ్య, నిర్మాణ రంగం, అభివద్ధి పనుల అవసరాలకు తరలించాలంటే నిర్ణీత రుసుం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఈ నిబంధన హిందూపురం పరిసర ప్రాంతాల్లో ఎక్కడా అమలు కావడం లేదు. ఒకవేళ ఎవరైనా అనుమతులు పొందినా రెట్టింపు తవ్వకాలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో మట్టితరలింపుదారులు నిబంధనలను యథేచ్ఛగా అతిక్రమిస్తున్నారు. మట్టి మాఫిపై నిఘా ఉంచి నియంత్రించాల్సిన రెవెన్యూ, జలవనరులు, భూగర్భ గనులు, విజిలెన్సు, పోలీసు శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కన్పిస్తోంది. మట్టితరలింపుపై గ్రామస్తులు ఎవరైనా సమాచారం అందించినా అధికారులు ఆ ప్రాంతానికి సకాలంలో వెళ్లడం లేదు. తూముకుంట పారిశ్రామికవాడలో స్థానికులు మట్టితరలింపుపై అధికారులకు సమాచారం ఇచ్చినా వారి నుంచి స్పందన కరువు అవుతోంది. ఖాళీ స్థలాల్లో మట్టి కోసం పెద్దపెద్ద గుంతలు పెట్టడంతో అక్కడ చిన్నపాటి వర్షాలకే గుంతల్లోకి నీరు చేరుతోంది. కొత్తవాళ్లు ఎవరైనా ఇక్కడికొస్తే ఈ నీటిలో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితిని నియంత్రించేందుకు ఇప్పటికైన సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఆరోపణలకు ఆధారాలు చూపండి : వైసిపి

ప్రజాశక్తి-హిందూపురం

వైసిపి నేతలపై ప్రజా ప్రతినిధులపై నిరాధారణ ఆరోపణలు చేయడం కాదు... ఆధారాలు ఉంటే చూపించాలని వైసిపి నాయకులు అన్నారు. టిడిపి నాయకులు చేసిన ఆరోపణలను వైసీపీ నాయకులు ఖండించారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, బి బ్లాక్ నరేష్, పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. బాలయ్య నియోజకవర్గ పర్యటన ఓ సినిమా షూటింగ్ తరహాలో ఉంటుందని ఎద్దేవా చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో బాలయ్య చేసిన అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు. టిడిపికి ఇక్కడ కాలం చెల్లిందని, వచ్చే ఎన్నికల్లో బాలయ్యకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మణి, నాగేంద్ర కుమార్, మల్లికార్జున, రోషన్, గిరి, నాయకులు బాబు, ఫారూఖ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు

చేసిన అభివృద్ధి చూపించండి : టిడిపి

ప్రజాశక్తి-హిందూపురం

వైసిపి అధికారంలోకి వచ్చినప్పటికి హిందూపురం నియోజక వర్గంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని అభివృద్ధి చేసి ఉంటే చూపించాలని టిడిపి నాయకులు సవాల్ చేశారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అనిల్‌కుమార్, అంజినప్ప, సతీష్ కుమార్ మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటిని నుంచి హిందూపురం నియోజకవర్గంలో పంపకాలు, నాయకుల విబేధాలతోనే సమయం అంత అయిపోయిందన్నారు. నియోజక వర్గ ఇన్‌చార్జ్ దీపికమ్మ ఆర్బాటలకే తప్ప అభివృద్ధిపై దృష్టి సారించడం లేదన్నారు. పురపాలక సంఘంలో అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడచినప్పటికి మున్సిపల్ చైర్‌పర్సన్ పెట్టిన తొలి సంతకం పని ఇంకా పూర్తి కాలేదన్నారు. పట్టణంలో రోడ్లన్నీ గుంతలుగా మారినప్పటికి కనీసం ఆ గుంతలను పూడ్చడం లేదన్నారు. ఇక అసుపత్రి అధ్వానంగా మారిందన్నారు. అభివృద్ధి విషయంలో తాము బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. బాలయ్య మూడో సారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఆనంద్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు

రాజ్యాంగ ప్రవేశికతో సామూహిక ప్రతిజ్ఞ చేస్తున్న హైకోర్టు జడ్జి తదితరులు

పేదలకు రాజ్యాంగ హక్కులు దక్కాలి

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పేదలందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులు దక్కాలని, అప్పడే రాజ్యాంగం లక్ష్యం నెరవేరుతుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీవిజయనగర న్యాయ కళాశాలలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు పేదవారికి దక్కాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక జీవితాశయంతో ముందుకు సాగితే విజయం దరిచేరుతుందన్నారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజాస్వామ్యవాదిగా పేదల న్యాయవాదిగా పేరొందిన సి.పద్మనాభ రెడ్డి చిత్రపటాన్ని, శ్రీ విజయనగర న్యాయకళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అల్మని లీగ్స్ అసోసియేషన్(అల)లోగోను హైకోర్టు న్యాయమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఎ.రామిరెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్ర చార్, కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు ఎం.శ్రీలత, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ తోపుదుర్తి కవిత, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, సీనియర్ న్యాయవాది పి.గురుప్రసాద్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి విద్యాసంస్థల్లో ఉన్నత విలువలు

ధర్మవరం టౌన్ : ఉన్నత విలువలు చక్కటి విద్యకు తార్కాణాలు శ్రీ సత్య సాయి బాబా విద్యాసంస్థలేనని ఎంపీడీవో సౌజన్యకుమారి పేర్కొన్నారు. సత్య సాయి బాబా జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య పాత సత్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన నేషనల్ లెవెల్ వ్యాసరచన పోటీల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి చదువులు చదివి, ఉన్నత స్థాయికి చేరాలన్నారు. విద్యాధరి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని జి. నవ్య శ్రీ రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో ఎంపికైన నేపథ్యంలో ఎంపీడీవో నవ్యశ్రీని అభినందిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి, ఆదిలక్ష్మి, లక్ష్మీ రాజేంద్ర, సమితి కన్వీనర్లు, నామా ప్రసాదు, శేషాచారి, సాంబశివుడు, కిషోర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్ష

ధర్మవరం టౌన్ : పట్టణంలోని బిఎస్ఆర్ బాలికల ఉన్నతపాఠశాలలో సత్యసాయిజిల్లా స్కూల్‌అసిస్టెంట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) మాదిరి పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షకు 200 మంది విద్యార్థినిలు హాజరయ్యారు. యూఎస్ఎకు చెందిన రెడ్డివిఠల్, జయచంద్రబాబులు పరీక్ష నిర్వహణకు ఆర్థికసాయం అందజేశారు. విశ్రాంత ప్రధానాచార్యులు ప్రసన్నకుమార్, జిల్లా స్కూల్ అసిస్టెంట్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు అన్నంసుధాకర్ తదితరులు ప్రశ్నాపత్రాలను విడుదలచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యమయ్య, నారాయణస్వామి, శ్రీనివాసులుపాల్గొన్నారు.

మడకశిర : నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఆదివారం స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్ష నిర్వహించినట్లు స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ తెలిపారు. అన్ని మండలాల నుండి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా హాజరైన గుండమల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిజమ్మ ,ఆగిళి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరదరాజులు ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఉమేష్, నాయకులు దత్తాత్రేయ, నాగేంద్ర, వేదాచలం, లక్ష్మణమూర్తి, శోభ, కరియన్న, దేవరాజు, రవీంద్ర, రంగయ్య, జబీర్, ఉమాశంకర్ పాల్గొన్నారు. అలాగే అగళి మండల నిర్వాహకులు రంగన్న చిత్రలింగప్ప ప్రభ రాజు రోళ్ళ మండల నిర్వాహకులు మహాదేవప్ప, ఉదయ్ అమరాపురం మండల నిర్వాహకులు రవి, శ్రీనివాసమూర్తి. గుడిబండ మూర్తి ,రవి తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానోత్సవం

ధర్మవరం నాట్యకళాకారులకు అవార్డులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

కాణిపాకంలో శ్రీసాయి నృత్యాంజలి ఫైన్ ఆర్ట్స్ వారు ఆదివారం నిర్వహించిన 8వ జాతీయ స్థాయి నందినృత్యోత్సవాలలో ధర్మవరం నాట్యకళాకారులు అవార్డులు కైవసం చేసుకున్న నాట్యగురువు బాబుబాలాజీ పేర్కొన్నారు. బాబుబాలాజీ, కమలాబాలాజీ శిష్యబృందం రామలాలిత్యతో పాటు 21మంది పాల్గొని నర్తించి బాల గణపతి, నాట్య నంది అవార్డు సాధించారన్నారు. దీంతో ధర్మవరం నాట్యకళాకారులకు కాణిపాక ఈవో, చైర్మన్, ప్రసిడెంట్ చేతులమీదుగా వినాయక నాట్య నందీశ్వర పురస్కార అందజేసి సత్కరించారని చెప్పారు.

5న నిర్మాణరంగ కార్మిక సదస్సు

నల్ల చెరువు : నిర్మాణరంగ కార్మిక సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం డిసెంబర్ 5వ తేదీ కదిరిలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాంబశివ కోరారు. మండల కేంద్రంలోని దామోదర్ మిషన్ కాంపౌండ్ లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నిర్మాణ రంగ కార్మికుల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయి. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా కదిరిలో నిర్వహిస్తున్న సదస్సుకు నల్లచెరువు మండలం నుండి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రమేష్, రైతు సంఘం శ్రీరాములు, సిఐటియు మండల కార్యదర్శి రామకృష్ణ, వివిధ మండలాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో స్పందన

పుట్టపర్తి అర్బన్ : ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం యథాతదిగా నిర్వహిస్తామని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్‌లోనే కాకుండా డివిజన్ మండల స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలోని ప్రజలు తమ సమస్యలపై ఇచ్చే అర్జీకి ఆధార్ కార్డు నకలు ఫోన్ నెంబర్ జతచేయాలని సూచించారు.

పుట్టపర్తిలో సత్యసాయి గిరిప్రదర్శన

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి పట్టణంలో ప్రతి పౌర్ణమికి ముందు రోజు నిర్వహించే గిరి ప్రదర్శన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక రథంలో సత్య సాయి చిత్రపటాన్ని ఉంచి ఈ రథాన్ని లాగుతూ గిరిప్రదక్షిణ నిర్వహిస్తారు. ఈ గిరి ప్రదర్శన ప్రశాంతి నిలయం గణేష్ గేట్ నుంచి ప్రారంభమై గోకులం, ఎనుములపల్లి గణేష్ సర్కిల్, జానకి రామయ్య పెట్రోల్ బంక్, కమ్మవారిపల్లి చింతతోపు మీదుగా ఏడు కిలోమీటర్లు తిరిగి పుట్టపర్తికి చేరుకుంటుంది. ప్రతి ఏటా నవంబర్ 23న సత్యసాయి జయంతి సందర్భంగా భక్తులు పుట్టపర్తికి పెద్ద ఎత్తున తరలివస్తారు. జయంతి వేడుకలు ముగిసిన తరువాత కూడా కొంతమంది ప్రజలు ఇక్కడే ఉండి గిరి ప్రదర్శన అనంతరం వారి వారి సొంత ప్రదేశాలకు తిరిగి వెళతారు.

సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ, నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్నా సెల్ ఫోన్ షాపు, మెకానిక్‌ల సమస్యలను పరిష్కరిస్తామని వైసిపి నేత వేణురెడ్డి భరోసా ఇచ్చారు. హిందూపూరం సెల్ పాయింట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను వేణురెడ్డికి ఆదివారం వివరించారు. దీనిపై స్పందించిన వేణురెడ్డి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇబ్రహీం, ట్రెజరర్ వసీం, సల్మాన్, బాబా, ముసవీర్, చంద్ర, వెంకట్, మోహన్ రాజ్, జబి, బాలు, జీవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

27న శాస్త్రవేత్తల పర్యటన

పుట్టపర్తి అర్బన్: ఈనెల 27, 28 తేదీలలో గ్లోబల్ స్థాయి గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల బృందం జిల్లాలో పర్యటిస్తారని రైతు సాధికారిక సంస్థ తెలిపింది. ఈ మేరకు ఆసంస్థ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. శాస్త్రవేత్తలు హిందూపురం మండలంలోని చలివెందుల గ్రామంలో పర్యటిస్తారన్నారు. ఎపిసిఎంఎఫ్ ప్రాజెక్టు అమలులో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశమై ప్రకతి వ్యవసాయం విధానం అమలు తీరు విస్తరణ సాధిస్తున్న ఫలితాలు పురోగతి గురించి తెలుసుకుంటారన్నారు. రెండవ బందం అదే రోజు పెనుకొండ మండలంలోని కోట్లపల్లిలో పర్యటిస్తుందన్నారు. రెండవ రోజు 28న బత్తలపల్లి మండలంలోని ఘంటాపురం గ్రామంలో పర్యటించి అక్కడ విత్తన గుళికల తయారీని డెమో ద్వారా తెలుసుకుంటారన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లాలో ఆదివారం నుంచి జనవరి 26 వరకు రెండు మాసాల పాటు నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఆదివారం ఉదయం పుట్టపర్తి మండలం బొంతలపల్లి గ్రామంలోని ఆర్ డి టి పాఠశాల ప్రాంగణం వద్ద ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి జిల్లా పంచాయతీ అధికారి శివకుమారి మాట్లాడుతూ పుట్టపర్తి, పెనుగొండ ,కదిరి, ధర్మవరం డివిజన్ స్థాయిలలో కూడా ప్రతిరోజు రెండు పంచాయతీ గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకు ముందు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, హౌసింగ్ ఇన్‌ఛార్జి పీడీ నర్సయ్య, న్యాయవాది హరికృష్ణ, కొండమ రాజు, గ్రామ సర్పంచి శ్రీనివాసులు ఎంపీటీసీ కుల్లాయప్ప, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ధ్యేయం

కొత్తచెరువు : రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి తెలిపారు. కొత్త చెరువులో చాకలి వీధి, పాత తహశీల్దార్ కార్యాలయం వీధి, వడ్డే వీధిలో ఆదివారం గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచి రాధా నాగరాజు, వైసిపి నాయకులు రెడ్డప్ప రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, షాజహాన్, సూరి, ముద్దల భాస్కర్, ఎల్లప్ప, చంద్రాయుడు, కృష్ణమూర్తి, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, రఫీ, ఎంపిడిఒ బారాంసాబ్, డిటి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - గాండ్లపెంట

యుటిఎఫ్ మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు తెలిపారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎం రామసుబ్బయ్య, అధ్యక్షులుగా రమణ నాయక్, ఉపాధ్యక్షులుగా జి ఖాదర్‌బాషా, ప్రమీల దేవి, ప్రధాన కార్యదర్శిగా నారాయణరెడ్డి, జిల్లా మహాసభ ప్రతినిధిగా వైవి సుబ్బారెడ్డి, మల్లికార్జునను ఎన్నుకున్నామన్నారు. అదే విధంగా కార్యదర్శులుగా మహేష్, బి రాజశేఖర్, పుష్పలత, శ్రీకృష్ణ చైతన్య, హలీమా సాయిరాంను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ కన్వీనర్ నాగరాజ్, సభ్యులు వెంకటరాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన నాయకులు

ప్రజాశక్తి - లేపాక్షి

మండలం పరిధిలోని అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు సీఐటీయూ నాయకులు ఆదివారం చలో విజయవాడ కార్యక్రమానికి బయలు దేరి వెళ్లారు. ఉద్యోగ భద్రత తో పాటు న్యాయమైన తమ డిమాండ్ల సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజప్ప, అంగన్వాడీ నాయకురాలు ధనమ్మ, ఆశా కార్యకర్తలు రాధమ్మ, సత్య, మంజుల, పార్వతమ్మ, ఆదిలక్ష్మి తదతరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో బత్తలపల్లి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి బత్తలపల్లి

బత్తలపల్లిలోని శ్రీజ్యోతి హై స్కూల్ విద్యార్థిని వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ తెలిపారు. శ్రీసత్యసాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 8, 9, 10 తరగతులకు చెందిన దాదాపు 3వేల మంది దర్మవరం తాలూకా స్థాయిలో పాల్గొన్నట్లు తెలిపారు. అందులో శ్రీజ్యోతి హై స్కూల్‌కు చెందిన విద్యార్థిని కె.గేయశ్రీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అదేవిదంగా స్కూల్ లెవల్స్ విన్నర్స్‌గా హర్షవర్ధన్ సాయి, తీర్ధి, హర్షవర్ధన్, కీర్తన నిలిచారన్నారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మతేజ, నాగ పెద్దిరాజు, కాటమయ్య, వెంకటపతి, శంకరయ్య, రమేష్, రాజశేఖర్, ధనలక్ష్మి, షబానా, షమీల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు కదిరి
E.P.NO:2/2017 in O.S.NO:174/2014
Between:
మదనపల్లి చాంద్ బాషా S/o మహబూబ్ పీరా ,D.No:9-488-23A1, మౌనిక థియేటర్ దగ్గర కదిరి టౌన్
...డిక్రీ హోల్డర్
మరియు
నల్లమాడ ఫరూక్ S/o లేట్ N.సలాం, D.No:3-351, Opp: ఉస్మానియా ఘని మజీద్, కుమ్మరవాండ్ల పల్లి, కదిరి రూరల్ మండలం. ...జడ్జిమెంట్ డెట్టార్
JDr.కు వేలం నోటీసు U/or 21 Rule 66 of CPC
పై E.P. లో JDr అయిన నల్లమాడ ఫరూక్ S/o లేట్ N.సలాం, D.No:3-351, Opp: ఉస్మానియా ఘని మజీద్, కుమ్మరవాండ్ల పల్లి, కదిరి రూరల్ మండలం అయిన మీ ఆస్తిని వేలము కోరుటకు పై కోర్టులో అమలు అర్జీ వేసియున్నారు. సదరు E.P మీ హాజరు నిమిత్తమై 14/12/2023వ తేదిన పై కోర్టులో వేలం నోటీసు కొరకు వాయిదా వేయబడి ఉన్నది. కావున మీరు స్వయముగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల పై E.P ని మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:14/12/2023
స్థలం:కదిరి
S.M.D.ఫైజుల్లా , M.A., L.L.B.,
డిక్రీ హోల్డర్ తరుపు వకీలు, కదిరి.

వదంతులను నమ్మొద్దు : బికె

ప్రజాశక్తి - గోరంట్ల

పెనుకొండ అసెంబ్లీ స్థానానికి టిడిపి అభ్యర్థి విషయంలో వస్తున్న వదంతులు నమ్మొద్దని టికెట్ తనకే వస్తుందని మాజీ ఎమ్మెల్యే బికె. పార్థసారధి అన్నారు. మండలములోని కోరేవాండ్లపల్లి బూదిలివాళ్ళపల్లిలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ 2024లో జరిగే శాసనసభ ఎన్నికల్లో పెనుగొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని ఎన్నికల్లో తనకు సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో కొంతమంది తనకు ఎమ్మెల్యే టికెట్టు రాదని వదంతులు సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్ర కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆధ్వర్యంలో ఎంపీ ఎమ్మెల్యేల టికెట్ల కేటాయింపు పై చర్చలు జరుగుతున్నాయే తప్ప టికెట్ల కేటాయింపు ఎక్కడా జరగలేదన్నారు. ఈసారి టిక్కెట్టు వచ్చేది తనకేనని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం దుర్మార్గపు పాలన సాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అశ్వత్ రెడ్డి, హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నరసింహులు, మరిరెడ్డి పల్లి నరసింహులు, దాసయ్య, బెల్లాల చెరువు చంద్ర, నీలకంఠారెడ్డి, నరేంద్ర, మాజీ సర్పంచులు బాలకృష్ణ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న బికె. పార్థసారధి

రహదారులు బాగుచేయండి

ప్రజాశక్తి - కదిరి టౌన్

రహదారులు బాగు చేసి ప్రజలు సురక్షితంగా గమ్యం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ ఎమ్మెల్యేకి సూచించారు. కదిరి హిందూపురం రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు పడడంతో ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయని అన్నారు, పింఛన్లు ఆపేస్తే రోడ్లు వేయొచ్చని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం సిగ్గుచేటని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రశ్నించిన ప్రతి పక్షాలపై కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చెయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి అంజిబాబు, రాజేంద్రప్రసాద్, హరిబాబు, శ్రీనివాసులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనం ప్రారంభం

కనగాన పల్లి : మండల కేంద్రంలో రూ. 40 లక్షలతో నిర్మించిన పౌర గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమా మోహన్ రెడ్డి తో కలిసి రాప్తాడు ఎమ్మెల్య్ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతపురము జిల్లా శాఖ అనుబంధగా కనగానపల్లి మండల కేంద్రంలో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ, ఎంపిపి భాగ్యమ్మ, సర్పంచి అంకె పరిమళ, జెడ్‌పిటిసి మారుతీ ప్రసాద్, గ్రంథాలయ అధికారి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో పట్టపగలే చోరీ

రూ.1.60 లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో పట్టపగలే ఇంటి తలుపులు బద్దలు కొట్టి చోరీ చేసిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధితుడు మనోహర్ నాయక్ తెలిపిన వివరాలు... మనోహర్‌నాయక్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా ఆయన భార్య పుట్టపర్తి పట్టణంలో పలు ఇళ్లలో పాచి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తోంది. వీరు పోగేసిన డబ్బులతో రెండు లక్షల రూపాయలు చీటీ వేశారు. ఈ నెలలో చీటీ పాట పాడగా 40 వేల రూపాయలు పోగా మిగిలిన రూ. 1. 60 లక్షలు వారికి వచ్చింది. ఆ నగదు ఇంటిలో పెట్టారు. వచ్చిన డబ్బులతో ఇంటిపైన రేకుల షెడ్డు వేయడానికి నిర్ణయించుకున్నారు. అయితే వారం రోజుల నుంచి పుట్టపర్తి పట్టణంలో సత్యసాయి జయంతి వేడుకలు జరుగుతున్న సందర్భంగా వారు సామగ్రి కొనుగోలు చేయలేకపోయారు. ఉన్న డబ్బులు తమ ఇంట్లో భద్రంగా దాచారు. ఆదివారం ఇంటిసభ్యులు ఎవరి పనికి వారు వెళ్లారు. ఇంటి తాళాలు ఆవరణంలో ఉన్న బాత్రూంలో వారి ఇంట్లో వాళ్లకి తెలిసే విధంగా దాచారు. అయితే మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ఇంటికి వెళ్లి చూడగా తాళం పగలగొట్టినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటిలో దాచిన రూ. 1. 60లక్షల నగదు, మూడున్నర తులం బంగారం, 15 వేల రూపాయల మొబైల్ దుండగులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గోరంట్ల రూరల్ : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో చోటుచేసుకుంది, పట్టణంలోని నాలుగో వార్డ్ జామియా మసీదు వీధికి చెందిన మేహరాజ్ (25) హిందూపురం నుంచి గోరంట్లకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా మల్లాపల్లి సమీపంలోని కొత్తపల్లి బస్టాప్ వద్దకు రాగానే...గోరంట్ల వైపు నుండి పాలసముద్రం వైపుకు వెళుతున్న పుట్ట పర్తి మండలం గువ్వలగుట్లపల్లి గ్రామానికి చెందిన జి మహేష్ ద్విచక్ర వాహనంలో ఎదురెదురుగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు, వెంటనే 108 వాహనంలో గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ఎస్ ఐ ధనుంజయ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ రమేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

చింతలపల్లి వద్ద..

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని చింతలపల్లి గ్రామ సమీపంలో బొలేరో వాహనం, ద్విచక్ర వాహనం ఢీకొనండంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే... తాడిపత్రి మండల పరిధిలోని ఎర్రగుంటపల్లిలో నివాసం ఉంటున్న శివశంకర్ పెద్దపప్పూరు నుంచి స్వగ్రామం వస్తుండగా తాడిపత్రి నుంచి పెద్దపప్పూరుకు వస్తున్న బొలేరో వాహనం ఢీకొంది. దీంతో శివశంకర్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో దోపిడీ పాలన : కందికుంట

కదిరి అర్బన్ : రాష్ట్రంలో దోపిడీ పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాలలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ పథకం ప్రజాప్రతినిధులకు ఎటిఎంలా మారిందని ఆరోపించారు. మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇంతవరకు అందలేదన్నారు. విద్యార్థులు నిరుద్యోగులు యువత ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు రాష్ట్రంలో మూడు లక్షల మంది విద్యార్థులు ఉన్నారన్నారని వీరికి బైజుస్ ట్యాబుల పంపిణీలో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ఒక్కొక్క విద్యార్థి పైన ఆరువేల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని కూడా తామే అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు లేదన్నారు. నియోజకవర్గంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : బికె.పార్థసారధి

ప్రజాశక్తి గోరంట్ల రూరల్

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి పేర్కొన్నారు. మండలంలోని మల సముద్రం గ్రామపంచాయతీ సర్పంచి సువర్ణ అశ్వర్థ రెడ్డి ఆధ్వర్యంలో కోరేవాండ్లపల్లి, బూదిలి వాండ్లపల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్థసారధి ఇంటింటికి తిరిగి టిడిపి మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవా నరసింహులు, వేణుగోపాల్, లక్ష్మీనరసప్ప, నీలకంఠారెడ్డి, జయరామ్,శ్రీనివాసులు, మని శేఖర్ రెడ్డి, నరేంద్ర రాయల్, నరేష్ యాదవ్, జనసేన పార్టీ నాయకులు సురేష్, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

ముదిగుబ్బ : మండలంలోని ఎస్ బ్రాహ్మణపల్లిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయప్రకాష్ ,చంద్రశేఖర్, మనోహర్, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు

అరుణాచలానికి బస్సు సర్వీసులు

పుట్టపర్తి క్రైమ్ : కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా పుట్టపర్తి డిపో నుంచి రెండు సూపర్ లగ్జరీ బస్సులు అరుణాచలానికి నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఇనయతుల్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముందుగానే బస్సులలో టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా ఈ బస్సులు నడుపుతున్నామన్నారు. అరుణాచలం నుంచి తిరుగు ప్రయాణంలో గోల్డెన్ టెంపుల్ తోపాటు కానిపాక వినాయక దేవాలయాన్ని కూడా దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు.

నేటి నుంచి కళ్యాణదుర్గానికి నూతన బస్సు సర్వీసులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం డిపో నుండి కల్యాణదుర్గానికి సోమవారం నుండి నూతన బస్సుసర్వీసులు ఏర్పాటుచేసినట్లు ట్రాఫిక్ ఇన్‌ఛార్జి వెంకటేశులు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి రోజు ధర్మవరం నుంచి ఉదయం 8-30గం టలకు, 9-45గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు బస్సు సర్వీసులు నడుపుతామన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - మడకశిర రూరల్

మండలంలోని హరే సముద్రం గ్రామంలో 25 కుటుంబాలు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి సమక్షంలో టిడిపిలోకి చేరాయి. వైసిపి సీనియర్ నాయకులు నరసింహమూర్తి గిరిష్ పాటు 25 మందికి మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టి నాలుగున్నరఏళ్ల పూర్తి అవుతున్న రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదన్నారు. రోజురోజుకీ టీడీపీకి ఆదరణ పెరుగుతుందని తెలిపారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - బత్తలపల్లి

స్థానిక ఆర్డీటి క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని శిక్షణ డిఎస్‌పి పృథ్వీరాజ్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా ఒక భాగమేనని ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు క్రీడల పైన ఆసక్తి చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ జయరాం, ఆర్గనైజర్లు శంకర, దినేష్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి మృతదేహానికి అంత్యక్రియలు

పుట్టపర్తి రూరల్ : వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన మూత్ర (3) అనే బాలుడు ఆరోగ్యం సరిగా లేక శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి సూపర్ హాస్పిటల్ చూపించుకోవడానికి గతవారం క్రితం వచ్చారు. బాలుడు ఆరోగ్యం విషమించి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. చిన్నారి మృతదేహాన్ని వారి రాష్ట్రానికి తీసుకు పోవడానికి మృతుని తల్లిదండ్రులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆదివారం పుట్టపర్తి లోనే అంత్యక్రియలు నిర్వహించ తలపెట్టారు. బాలుడి తల్లిదండ్రులు ఖిద్మత్‌బిఎ ఖల్క్ చారిటబుల్‌ట్రస్ట్ సభ్యులను సంప్రదించగా సంస్థ సభ్యులు స్పందించారు. షామీర్, అలీ, చాంద్, షాకీర్ , సాయి,మాతంగి, సూపర్ హాస్పిటల్ కు చేరుకొని మృతదేహాన్ని తీసుకుపోయి వారి సంప్రదాయం ప్రకారం స్థానిక శ్మశానంలో అంత్యక్రియలను నిర్వహించారు.

ముగిసిన చదరంగం పోటీలు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని కెఎస్ఎన్ డిగ్రీ, పీజీ మహిళా కళాశాల వేదికగా ఆంధ్రా చెస్ అసోసియేషన్ సా రథ్యంలో ఆల్ అనం తపురం జిల్లా చెస్ అసోసియేషన్ సౌజ న్యంతో ఏ1 చెస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పాఠశాలల ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్-2023 విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆల్ అనంతపురం చెస్ అసోసియేషన్ ఛైర్మన్ బాలరాజు, అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి ఉదయ్‌కుమార్ నాయుడు మాట్లాడుతూ టోర్నమెంట్‌కు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 185 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్య, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్, హైకోర్టు అడ్వకేట్ దీపక్ దయానంద్, ఫోరెన్సిక్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, స్పాన్సర్ ఈపూరి రవికుమార్, ప్రశాంత్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ గోవిందరాజు, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ ఇంటర్నేషనల్ ఫణికుమార్, ఆర్బిటర్లు రామసుబ్బారెడ్డి, శివక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఒ కొండయ్య

అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నాయకులు నివాళి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ బాధ్యత వహించాలని డిఆర్ఒ కొండయ్య పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లో డిఆర్ఒ, ఇతర అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు భారతీయ పౌరుడిగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులతో తాము చిత్తశుద్ధిగా రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఈవో వెంకటనారాయణ, సెక్షన్ సూపరింటెండెంట్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపాలిటీ ఆర్వో ఆనందకుమార్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు. కళాశాలతోపాటు పలువురు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అదేవిధంగా కెహెచ్ఐ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో భారతరాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుని ప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్ నాయక్,అధ్యాపకులు షమీవుల్లా, చిట్టెమ్మ, కిరణ్‌కుమార్, భువనేశ్వరి, పావని, పుష్పవతి,సౌజన్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తుంపర్తిపరమేష్, కేశగాళ్ల వెంకటేష్, తదితరులు స్థానిక కళాజ్యోతిలో ఉన్నఅంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పుట్టపర్తి రూరల్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా యంత్రాంగం ఆదివారం ఘనంగా నిర్వహించుకుంది. జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ విష్ణు జిల్లా పోలీస్ సిబ్బంది, కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది తో భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి విజయ్ కుమార్, ఆర్ఐ టైటాస్, ఆర్ఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నదే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రదాన ఆశయమని ఎంఇఒ గోపాల్‌నాయక్ అన్నారు. పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్లో ఆత్మీయట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసం దర్భంగా 8,9,10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనంపోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో 191 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు రాజ్యాంగంపట్ల అవగాహన కల్పించేందుకు ఆత్మీయ ట్రస్టు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ట్రస్టు చైర్మన్ శెట్టిపిజయచంద్రారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధన కోసం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ఎంఇఒ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ ట్రస్టు వైస్‌ఛైర్మన్ శెట్టిపి సూర్యప్రకాష్‌రెడ్డి,కాకతీయ విద్యానికేతన్ కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలా జయచంద్రారెడ్డి, ఎపిటిఎఫ్ రవీంద్రారెడ్డి, యుటిఎఫ్ రామకృష్ణనాయక్, రామాంజినేయులు, ఆదిశేషు, ట్రస్టు సభ్యులు వాయల్పాడు హిదయతుల్లా, సాకే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం బాధ్యతగా గుర్తించాలని బత్తలపల్లి తహశీల్దార్ యుగేశ్వరిదేవి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ప్రసాద్, మాతంగి రాజా, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాల్యవంతంలో ఎస్సీ జన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇన్‌ఛార్జి రాంప్రసాద్, సాకే గోపాల్, వీరనారప్ప, చిన్న, ఆదినారాయణ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన అంబేద్కర్ కి నివాళిగా కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవంగా ప్రకటించిందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి దండోరా నాయకులు, మాల మహానాడు నేతలు, పెనుకొండ అభివృద్ధి కమిటీ నాయకులతో కలసి పొగాకు రామచంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘనగిరి విద్యానికేతన్ ఆవరణంలో జె వి వి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి హరి, పెనుకొండ జోన్ అధ్యక్షులు నబి, కార్యదర్శి ఇమ్రాన్ బాషా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాల్ నందు నిర్వహించిన కార్యక్రమానికి సబ్ కలెక్టర్ కె. కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐక్యరాజసమితి సలహాదారుడు రవిశంకర్ గురూజీ, భారత రాజ్యాంగ దినోత్సవం కమిటీ కన్వీనర్ ఎస్.రావుఫ్,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ రామన్న, తహశీల్దార్ సురేష్ కుమార్, అర్బన్ కాలనీ రాము, కమిటీ సభ్యులు టి. రామాంజనేయులు, కోనాపురం పెద్దన్న, ఎంఎస్ మూర్తి, నరసింహులు, సిరాజుద్దీన్, అమృత యాదవ్, ముత్యాలమ్మ, సరోజమ్మ, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రంథాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచి రాధా నాగరాజు, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, అంగడి సత్తి, ముద్దల భాస్కర, సోమశేఖర్ రెడ్డి, వెంకట్రాముడు, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దరాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గుర్రం శీన, మాసపల్లి సాయి,ఉడుముల రాము కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్ చాంద్ బాషా, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శీన, చాంద్ భాషా, పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాసపల్లి సాయి, కౌన్సిలర్లు గజ్జలశివ,చింత ఎల్లయ్య, నాయకులు చాంద్ భాష, రాయపాటి రామకృష్ణ, ఉడుముల రాము, చెలిమి పెద్దన్న,కత్తే పెద్దన్న, స్టోర్ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ పరంధాముడు, బైముతక రమణ, వైసిపి విద్యార్థి సంఘం నాయకులు అమర్నాథ్ రెడ్డి,బెస్త వెంకటరాముడు, ప్రవీణ్, చింతకాయల నరేష్, సుభాన్, తిరుమల, బడిమిల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : మండల పరిధిలోనిజిల్లెడు గుంట పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు అంబేద్కర్ చిత్రపటానికి, రాజ్యాంగ పీఠికకు పూలమాలలు ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భూతన్న, ఉపాధ్యాయులు సుధారాణి, సునీత, కరియన్న, ఇందిరమ్మ, శ్రీనివాసులు, ముద్దరంగప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని ఎమ్మెల్యే శంకర్ నారాయణ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ జయ శంకర్ రెడ్డి, సునీల్, ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది బిటి. రవి, నేత్రావతి, అమ్మజమ్మా, ఓబులప్ప పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వారక్క నరసింహామూర్తి, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, డీలర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : బహుజన చైతన్య వేదిక,అల్‌దికౌసర్ సేవ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ ,బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హై కోర్ట్ న్యాయవాది శివరామకృష్ణ, అల్ ఆల్ కౌసర్ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మద్, పెప్సీ నిసార్, బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, సోమందేపల్లి సూరి,కార్యదర్శి రాంపురం రామాంజనేయులు, మీడియా కోఆర్డినేటర్ క్రిస్టఫర్, కోఆర్డినేటర్ మునుమడుగు నరసింహులు, రామకష్ణ, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి రొద్దం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ పాఠశాల లో ఆదివారం భారత రాజ్యాంగం దినోత్సవం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు, ఉపాధ్యాయులు శివకుమార్, సౌట్స్ విద్యార్థుల పాల్గొన్నారు.

రొద్దం : మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

మడకశిర : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు తిప్పేస్వామి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తనయుడు జయరాజ్, పట్టణ కన్వీనర్ పుట్టాకామప్ప క్రిష్ణమూర్తి, విక్రమ్, రాకేష్ , బొజ్జప్ప , మైలారప్ప తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : భారత రాజ్యాంగం పట్ల భారత పౌరులందరూ విధేయులై ఉండాలని కొండగట్టుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండగట్టుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో భాగ్య రేఖ అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎఒ జిలాని, మోహన్ బాబు, నరసింహులు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : రాజ్యాంగదినోత్సవాన్ని ఆదివారం పట్టణంలోని టిడిపి, వైసిపి నాయకులతో పాటు, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వేణురెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మేన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున, రోషన్, మణి, రమేష్‌కుమార్, అంజినప్ప, అనీల్ కుమార్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.